# గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్




గద్వాల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అన్నారు. బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ యం. మహేందర్ రెడ్డి పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, పారిశుద్ధ్య పనులు చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 8570 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు కలెక్టర్ అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందు హాజరుకావాలని ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షాలలోకి అనుమతించ కూడదని అన్నారు. హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు కచ్చితంగా తీసుకొని రావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, రీజినల్ కో - ఆర్డినేటర్ రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను సత్వరమే అమలు చేయాలి అప్పటివరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

## వర్గీకరణ పై వేసిన కమీషన్ కి వినతిపత్రం అందజేత ? మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, విద్య ఉద్యోగ ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో సరైన న్యాయం చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్ బి ఆర్ కే భవన్ లో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై రిటైర్డ్ హైకోర్టు జడ్జితో కమిషన్ డాక్టర్ జస్టిస్ సమీమ్ అక్తర్ కి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా వచ్చే రిజర్వేషన్ల ఫలాలు జనాభా ధమాషా ప్రకారం దక్కకపోవడంతో, రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీ కులాలన్నిటికీ అందేలా న్యాయం జరగాలని, అన్ని రంగాలలో సమాన వాటా దక్కాలని అందుకోసం ఎస్సీలలో ఏబిసిడిలుగా వర్గీకరణ జరగాలని గత 30 సంవత్సరాల నుంచి న్యాయం కోసం ఉద్యమిస్తున్నాం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1999 లో వర్గీకరణ అమలుకు గత ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం మూలంగా 2000 సంవత్సరం నుండి 2004 సంవత్సరం వరకు వర్గీకరణ అమలు చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ అమలైన నాలుగు సంవత్సరాల్లో 23 వేల ఉద్యోగాలు మాదిగ మాదిగ ఉపకులాలకు దక్కాయి, అంతేకాకుండా ఐఏఎస్ ఐపీఎస్ ఇంజనీరింగ్ అనేక విద్య అవకాశాల్లోనూ మాదిగ మాదిగ ఉపకులాలకు సమాన వాటా రావడం జరిగింది 2004 సంవత్సరం తర్వాత బిల్లును సుప్రీంకోర్టులో కేసు వేసి కొట్టేపించడం జరిగింది .

2024 ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును ఏదైతే 2000 సంవత్సరం 2004 సంవత్సరం వరకు ఏ విధంగా అయితే వర్గీకరణ అమలు జరిగిందో అదే స్థాయిలో వర్గీకరణ ఆమలు జరగాలని రాష్ట్రాలకు బాధ్యతగా సుప్రీంకోర్టు ఇవ్వడం జరిగింది

ఆగష్టు 1 వ తేదీన సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ అసెంబ్లీలో ప్రకటన చేస్తూ ప్రస్తుతం భర్తీ కాబోతున్న ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. డి ఎస్ సి ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టులు పెద్ద మొత్తంలో భర్తీ చేస్తున్న నేపథ్యంలో మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగింది2004 లో సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రద్దు చేసిన వెంటనే ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ చట్టాన్ని అమలులోకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం2024 లో సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అని చెప్పిన వెంటనే ఉమ్మడి రిజర్వేషన్ చట్టాన్ని రద్దు చేసి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలుకోకి తీసుకురావాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కోరారు ఆయన వెంట సిరిపంగ చందు ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నారు.

# నిజాయితీ చాటుకున్న గద్వాల్ డిపో మహిళా కండక్టర్ తాయమ్మ



గద్వాల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) గద్వాల్ డిపో మహిళా కండక్టర్ ఈడిగొనిపల్లె తాయమ్మ( ఇ.నెంబరు 152381) బుధవారం గద్వాల నుంచి వనపర్తి డ్యూటీ సర్వీస్ చేయచుండగా రెండో ట్రిప్పులో ఇద్దరు ప్రయాణికులు గద్వాల నుండి ఎర్రవల్లి వరకు ప్రయాణించి అక్కడ వారు దిగి వెళ్లిపోయారు. వారు బస్సులో బ్యాగు మర్చిపోవడం జరిగింది. ఆ ప్రయాణికులు గద్వాల్ డిపోకు వచ్చి కంట్రోలర్ ఎస్.నరసింహులు(ఏ డి సి) ని అడగడం జరిగింది. వనపర్తి లో దిగిన తర్వాత ఆ బ్యాగును గమనించడం జరిగింది. దాంట్లో విలువైన డాక్యుమెంట్స్ విదేశీ కరెన్సీ 250000 వరకు, నాలుగు పాస్పోర్టులు ఉన్న ఆ బ్యాగును తీసుకొని వచ్చి కంట్రోలర్ ఏడిసి నర్సింహుల ఆధ్వర్యంలో మరిచిపోయిన ప్రయాణికులకు అప్పజెప్పడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైయస్సార్



యాదాద్రి భువనగిరి / ఆలేరు : వుదయం ప్రతినిధి: ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎ ఎన్ ఆర్ గార్డెన్స్ లో మోటకొండూరు మండలం మాటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అనంతుల మాధవ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతుల లక్ష్మారెడ్డి, జెన్న సిద్ధులు, బండ్రు సిద్ధులు, భైరపాక పరుశురాములు, భైరపాక సతీష్, ఎరుకలి విఘ్నేష్, బైరపాక ఉప్పలయ్య బొడ్డు సిద్ధులు, జంపాల శ్రీను, భైరపాక సిద్ధులు, బండ్రు కుమార్, పప్పుల రమేష్ ,జెన్నె సిద్ధులు, జెన్నె రాజు ముత్యపు వెంకటేష్ వాకిటి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డా. శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్పూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

## పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు ఉచితంగా కంటి అద్దాలు పంపిణి



యాదాద్రి భువనగిరి / భువనగిరి : నవంబర్ వుదయం ప్రతినిధి : మండలంలోని తాజ్పూర్ గ్రామంలో సామాజికవేత్త గ్రామ అభివృద్ధి ప్రదాత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో డాక్టర్ సుమంత్ కంటి దవాఖానా భువనగిరి సహకారం తో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం మరియు ఉచిత అద్దాల పంపిణి కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అవసరమైన వారందరికీ ఉచితంగా కంటి అద్దాలను డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలు విముక్తి కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరం లో పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తు లో మరెన్నో కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు మరియు ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్ గ్రామ మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భక్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన





బెల్లంపల్లి, నవంబరు13 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని ద్వారాకపూర్ గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అనంతరం అన్న ప్రసన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి శ్రీ రాములు పాల్గొని మాట్లాడారు.. గ్రామ ప్రజలందరు ఏకమై దాతల సహకారంతో ఆలయం నిర్మించుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. ద్వారాకపూర్ గ్రామ అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సాకరాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో హనుమాన్ విగ్రహ ధాత మాసాడి రామకృష్ణ శోభారాణి దంపతులు, భక్తులు.. రమేష్, చంద్రగిరి గోపాల్, శ్రీనివాస్, ఎల్లకుల సురేష్, కొంగ పెంటయ్య, మాసాడి ప్రదీప్, ఎం లక్ష్మన్, కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి యువజన అధ్యక్షుడు మహేందర్, వేద పండితులు గురు స్వామి శర్మ,కిరణ్, పురుషోత్తం, సాయిరాం, విష్ణు లక్ష్మన్, మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో బండిరాజుల శంకర్ కు ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ హైదరాబాద్ ఇటీవల మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 ను, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కవి,రచయిత విద్యావేత్త శ్రీ రామకృష్ణ విద్యాలయ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బండి రాజుల శంకర్ అందుకోవడం సంతోషకరమణి అన్నారు. బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ కవి రచయిత విద్యావేత్త బండి రాజుల శంకర్ కు అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్,రంగారావు ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత..

## ఎస్ఐ కిరణ్ కుమార్



బెల్లంపల్లి, నవంబరు13 (వుదయం ప్రతినిధి)ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం పోలీస్టేషన్ పరిధిలోని కాని పేట గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో కి కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాల నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ ధరించాలి అని సూచించారు. గ్రామంలోమరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ నారాయణ, నాయకులు రుకుం సంతోష్ యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్దనపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



వర్ధన్నపేట నవంబర్ 13 (వుదయం ప్రతినిధి): వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులైన నరకుడు వెంకటయ్య,వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులచే వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గ, పాలకుర్తి నియోజకవర్గ శానసభ్యురాలు హనుమా%శీ%డ్ల యశశ్విని ఝాన్సీ రేడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , రాష్ట్ర ఏస్సీ సేల్ చైర్మన్ ప్రితం ,డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూలి

పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తిపు ఉంటుంది అని, నూతనంగా నియమితులైన సభ్యుల%శీ%దరికి శుభాకాంక్షలు తెలిపారు, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు ,రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి,రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడలని తెలిపారు,మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి,దళారుల వ్యవస్థ లేకుండా చేయాలనీ అనీ,రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేకపథకాలుప్రవేశపెట్టారన్నారు,చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధువ సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది,ఇల్లంద వ్యవసాయ కమిటీనిఆదర్శవంతమైనదిగాతీర్చిదిద్దానన్నారు,బీఆర్ఎస్ విధ్వస పాలనా నుండి రాష్ట్ర%శీ% ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయనిస్తుధని తెలిపారు..ఈ సమావేశంలో ఎమ్మెల్యేలతో పాటు.. నియోజకవర్గ నాయకులు, బ్లాక్ మరియు మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సీ చైర్మన్ ప్రీతం, ఎమ్మెల్యేలు నాగరాజు, యశస్విని రెడ్డిలను గజమాలతో సన్మానం



వర్ధన్నపేట నవంబర్ 13 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నూతనంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజ్ మామిడాల యశస్విని రెడ్డి లను వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానం చేసినవారు వరంగల్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, హనంకొండ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నందిపాక భాస్కర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కందికట్ల రాజయ్య, ఎస్సీ సెల్ జనగాం జిల్లా నాయకులు సోమారపు శ్రీకాంత్, యాకయ్య వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్ష...

కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని కేరళ హై స్కూల్ లో 8 మండలాల డివిజన్ స్థాయి (ఇబ్రహీంపట్నం భీమారం కథలాపూర్ కోరుట్ల మల్లాపూర్ మేడిపల్లి మెట్ పల్లి రాయికల్ ) ఎంఈఓ లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు ఇందులో జిల్లా విద్యాధికారి డాక్టర్ బి జగన్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జాతీయ సాధన సర్వే 2024 పరీక్షలో మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు డిసెంబర్ 4న నిర్వహించి జాతీయ సాధన సర్వే పరీక్షలు (నాస్) జగిత్యాల జిల్లాను మంచి స్థానంలో నిలిపేందుకు 3,6,9 తరగతు ల విద్యార్థులకు నాస్ పట్ల అవగాహన కల్పించాలని పేర్కొన్నారు అలాగే 10వ తరగతి పరీక్షలో





100శాతం ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు మధ్యాహ్న భోజనం అకాడమిక్ మానిటరింగ్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థుల హాజరు డ్రాప్ బాక్స్ లపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు ఇందులో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ జిల్లా సెక్టోరియల్ అధికారులు సిహెచ్ సత్యనారాయణ కొక్కుల రాజేష్ సంతోష్ అంజయ్య కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ యంఎ బారి మండల విద్యాధికారులు కోరుట్ల జి నరేశం మెట్ పల్లి యం చంద్రశేఖర్ కథలాపూర్ ఎల్ శ్రీనివాస్ మల్లాపూర్ కె దామోదర్ రెడ్డి రాయికల్ ఎస్ రాఘవులు భీమారం వై మధుసూదన్ రెడ్డి మేడిపల్లి ఆకుల లక్ష్మీనర్సయ్య ఇబ్రహీంపట్నం బి మధు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్స్ స్పెషల్ ఆఫీసర్స్ సిసిఓ కె రాజేశ్వర్ సి ఆర్ పి లు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మంత్రి మంత్రి ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం...

కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి రెండు కోట్ల 25 లక్షల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రభుత్వ విప్ వేములవాడ



కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి రెండు కోట్ల 25 లక్షల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రభుత్వ విప్ వేములవాడ

నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంజూరు చేయించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి పొన్న ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసుల చిత్రపటాలకు సిరికొండ గ్రామపంచాయతీ వద్ద పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సిరికొండ గ్రామానికి సంబంధించి సబ్ స్టేషన్ అవసరం ఉన్నదని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఆది శ్రీనివాస్ నెలరోజుల వ్యవధిలోనే సబ్ స్టేషన్ ని సిరికొండ గ్రామానికి మంజూరు చేసి దానిని సకాలంలో పూర్తి చేశారని ఇలా మాట ఇచ్చి నెరవేర్చడం కేవలం ప్రజా ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమవుతుందనీ వారు తెలిపారు అనంతరం గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి పూర్ణ ప్రభాకర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మాదరవేణి రాజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు లింగాగౌడ్ నాయకులు పెద్దిరెడ్డి హాఫీజోద్దీన్ వెల్చాల సత్యనారాయణ పులి హరిప్రసాద్ గోపిడి ధనుంజయ రెడ్డి పుంద్ర నారాయణరెడ్డి ఎండి ముబీన్ లింగారెడ్డి ముంజ నందం గౌడ్ జలంధర్ గౌడ్ దొమ్మటి అర్జున్ గౌడ్, నీలి భూమారెడ్డి దుప్పల రాజన్న చుక్క పెద్దరాజం ఏను గంగారెడ్డి మారిశెట్టి మల్లేశం బూర్గుల నవీన్ దైవతి ప్రణయ్ దులూరు సందీప్ రోడ్డ బాలు రైతులు గ్రామ ప్రజలు కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల ఎమ్మెల్యే చేపట్టిన పాదయాత్ర రైతులను తప్పుదోవ పట్టించడానికే...

**-బిఆర్ఎస్ చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని రైతులు నమ్మే పరిస్థితి లేరు....**
**-అడుగడుగునా అవమానాలు జరిగిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారరు...**
**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో గల జువాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంల నిర్వహించారు ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాదయాత్ర ఎందుకోసం చేశారో చెప్పాలన్నారు ఆయన పాదయాత్ర సందర్భంగా ఓ రైతును రుణమాఫీ గురించి అడిగితే అయిందని చెప్పడం జరిగిందని అలాంటప్పుడు ఎమ్మెల్యే సంజయ్ ఎందుకు పాదయాత్ర చేస్తున్నారో తెరపాలన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కోరుట్ల నియోజకవర్గం లో ఉన్నటువంటి వ్యవసాయ ఆధారిత పరిశ్రమ ముత్యంపేట చక్కర కర్మాగారాన్ని ప్రైవేటుపరంగా నడుస్తున్న పరిశ్రమను 2014 ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీని పూర్తిగా ప్రభుత్వ పరం చేసే నడిపిస్తామని ఒక ముఖ్యమంత్రి కూతురు కల్వకుంట్ల కవిత అన్నారు కానీ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాల పాలనలో నడుస్తున్న షుగర్ ఫ్యాక్టరీని మూసి వేసిన ఘనత కల్వకుంట్ల కుటుంబాన్నిదేనన్నారు గతంలో రైతులు రైతు సమస్యలపై ధర్నా చేస్తే ఆనాటి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పంచ కట్టుకున్న వాళ్లే రైతులు పాయింట్లు తోడుకున్న వాళ్ళు రైతులు కాదని ఎద్దేవా చేశారు కానీ మంగళవారం జరిగిన పాదయాత్రలో పాయింట్లు తొడిగిన వారే పాల్గొన్నారు కదా మరి వారి రైతులు కాదా అని అలాంటప్పుడు రైతుల కోసం పాదయాత్ర ఎందుకో చెప్పాలన్నారు గత 60 సంవత్సరాల్లో 69 వేల కోట్ల ఉన్న అప్పులను కేవలం బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల్లో 700 కోట్లు అప్పులు చేయడం ఏంటని ప్రశ్నించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏకకాలంలో 72 వేల కోట్ల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలో ఎక్కడ కూడా ఇలాంటి రుణమాఫీ జరగలేదన్నారు హైదరాబాదులో జరిగిన ఓ విలేకరుల సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విలేకరులపై దురుసుగా ప్రవర్తించి అనంతరం సారీ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు గతంలో మీరు చేస్తే అది సంసారం ఇతరులు చేస్తే అది వ్యభిచారం అవుతుందా అని ప్రశ్నించారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు తమ సొంత డబ్బులతో పనులు పూర్తి చేసిన ఇప్పటివరకు వారికి బిల్లులు రాకుండా చేసింది మీరు కాదా? దాని కారణంగా ముల్లారాంపూర్ సర్పంచ్ ఆత్మహత్య చేసుకుని వారి కుటుంబం రోడ్డున పడడానికి కల్వకుంట్ల కుటుంబమే కారణమన్నారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కింటాలుకు 8 కిలోల తరుగు తీస్తే అప్పుడు ఎందుకు రైతుల పక్షాన ప్రశ్నించలేదని ఇప్పుడు రైతుల పక్షాన పోరాడుతున్నామనడం ఎంతవరకు సమంజసమన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది యువకులు బలిదానాలు చేసుకుంటే ఏర్పడ్డ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల బడ్జెట్ గా మార్చిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదేన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో వచ్చిన ఆమె మేరకు ఒక్కటి ఒక్కటిగా అమలు చేస్తూ వస్తున్నామని అందులో భాగంగా ఇప్పటి వరకు 18 వేల కోట్లతో 1 లక్ష 50 వేల లోపు ఉన్న రుణాలను మాఫీ చేయడం జరిగిందని రెండు లక్షల లోపు రుణాలు కూడా త్వరలోనే ప్రభుత్వం మాఫీ చేసేందుకు కృషి చేస్తుందన్నారు ప్రతి ఒక్క అర్హులైన రైతులందరికీ తప్పకుండా రుణమాఫీ చేసే తీరుతామన్నారు గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థ విధానాలతో తెలంగాణను అన్ని రంగాల్లో నాశనం చేశారని ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాజకీయంగా సమాధి చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలు పున:నిర్మాణ బాధ్యతను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఇచ్చారని కేసీఆర్ ముందు చూపు లేకుండా 7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారని నెలకు 7 వేల కోట్ల రుపాయలు వడ్డీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు అయినా కూడా ఎన్ని అడ్డంకులు వచ్చిన సంక్షేమ పథకాలు అమల్లో వెనక్కి తగ్గకుండా రాష్ట్రాన్ని ముందుకు తీసుకు పోతున్నమని జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గంలో ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు మూసివేసిన తర్వాత 2014 పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా బరిలో దిగిన కల్వకుంట్ల కవిత గెలిచిన తర్వాత 100 రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని అదే విధంగా కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేయని పక్షంలో ప్రదాన గేటుకి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటానని అన్నారని ఇప్పుడు ఆయన కొడుకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కూడా రైతుల కోసం ప్రాణాలు ఇస్తానని భీరాలు పలకడం తగదన్నారు ప్రజలను రైతులను మభ్య పెట్టడంలో అక్కడ కేసీఆర్



కేటీఆర్ లకు నకిలీలుగా ఇక్కడ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు ప్రజలను మభ్య పెడుతూ తిరుగుతూ ఉన్నారన్నారు నాడు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఆనాటి కోరుట్ల ఎమ్మెల్యే అసమర్థత వల్ల ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మూతపడిందని బిఆర్ఎస్ పాలనలో వడ్లు క్వింటాలు 8 కిలోల వరకు కటింగ్ చేసినప్పుడు సంజయ్ ఎక్కడ పోయినావని వడ్ల కొనుగోలులో జాప్యం జరిగి కల్లాల నుంచి వర్షానికి ధాన్యం కొట్టుకు పోయిన రైతులు నష్టపోయిన సందర్భాల్లో సంజయ్ ఎక్కడ పోయావని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె ఎక్కిన మరుక్షణం నుంచి బిఆర్ఎస్ వాళ్లు విమర్శలు చేయడం మొదలు పెట్టారన్నారు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేపట్టిన పాదయాత్రలో ఋణమాఫి గురించి రైతులను కోరుట్ల ఎమ్మెల్యే ప్రశ్నలు అడగడ మాకు రుణమాఫీ జరిగిందని రైతులు తెలపడంతో కంగు తిన్నారని తెలిపారు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 18 వేల కోట్ల రూపాయల పై చిలుకు రైతు రుణాలను మాఫి చేసిందని దీంతో పోల్చితే నాడు బిఆర్ఎస్ పాలనలో చాలా తక్కువ రుణాలు మాఫీ అయ్యాయని అది కూడా లక్ష రూపాయల రుణం ఉన్న రైతులకు కేవలం యేడాదికి 25 వేల రూపాయలు వరకు మాత్రమే రుణాలు చెల్లించారని అది రుణం వడ్డీకే సరిపోయిందన్నారు కోరుట్ల నుంచి జగిత్యాల వరకు చేపట్టిన యాత్ర తిన్నది అరగక చేపట్టిన యాత్ర అని కోరుట్ల ప్రజలు ఎన్నుకున్న అంశాన్ని మదిలో ఉంచుకుని ప్రజా అబివృద్ధి కోసం ప్రయత్నం చేయడం వదిలి తిన్నది ఆరగించుకోవాడానికి యాత్ర చేపట్టానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలపడం పట్ల మండిపడ్డారు రైతులకు బేడీలు వేసి దుర్మార్గ చరిత్ర ఉన్న బిఆర్ఎస్ నాయకులు రైతుల క్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటుగా రైతుల క్షేమం సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని రైతు వ్యతిరేక పార్టీలు బిఆర్ఎస్ నాయకుల విష ప్రచారాలను రైతులు కానీ ప్రజలు కానీ నమ్మే పరిస్థితి లేదన్నారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు ఎంభేరి నాగభూషణం నాయకులు సంగ లింగం పుప్పాల ప్రభాకర్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వసీమ్ ఇబ్రహీంపట్నం మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రీజ్జు కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ సోగ్రాబి మ్యాకల నర్సయ్య నజ్జు భాయ్ బెజ్జరపు శ్రీనివాస్ కంభ సురేష్ పసుల కృష్ణా ప్రసాద్ అక్బర్ జాగిలం భాస్కర్ మెట్ పల్లి మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ భూమేస్ చిట్యాల లక్ష్మి నారాయణ ఎడ్ల రమేష్ నేతి శ్రీనివాస్ కటకం దివాకర్ చిట్మేల రంజిత్ గుప్తా గొల్లపల్లి ఎల్లయ్య డబ్బా రాజేశ్ మొగిలి పెట్ రమేష్ ముకెర లంబాద్రి యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నసీర్ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయం అంటె హుందాగా ఉండాలి...

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి నవంబర్ 13 (వుదయం విలేఖరి) రాజకీయాలు అంటే హుందాగా చేయాలని చిల్లర పనులు చేయవద్దని పగలు మానుకొని పనులు చేయండని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు మెట్పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఇప్పటివరకు బోనస్ ఊసే లేదని రైతు రుణమాఫీ కాలేదని రైతుబంధు నేనే లేదన్నారు మంగళవారం తాను చేపట్టిన పాదయాత్రలో రైతులే స్వయంగా పాల్గొన్నారు ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలను విద్య వ్యవసాయం గురించి కూడా ముఖ్యమంత్రికి అవగాహన లేకపోవడం దారుణమన్నారు ప్రతిపక్షాల మీద పగలు మానుకొని ప్రజలకు కావలసిన అవసరాలు తీర్చాలని సూచించారు పాదయాత్ర అంటే ఎలక్షన్ల ముందే చేయాలన్న రాజకీయం తమకు తెలియదన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయిరెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గండ్ర రాధమ్మ రాఘవేంద్రరావు ప్రశాంత నిలయం ఏర్పాటు...







కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో గండ్ర రాధమ్మ రాఘవేందర్ రావు ప్రశాంత నిలయం (వృద్ధాశ్రమం) నూకపల్లి ఏర్పాటు చేశారు ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట నర్సింగరావు నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు చెల్మెడ లక్ష్మి నర్సింహ రావు జువ్వాడి కృష్ణారావు హైకోర్టు న్యాయవాది గండ్ర మోహన్ రావు వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రావు ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ రావు వెలమ సంక్షేమ సంఘం సభ్యులు నాయకులు తదితరులతో కలిసి పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్మాణం చాలా ఆనందదాయకమని చాలా ఏళ్లుగా వృద్ధాశ్రమం నిర్మాణం కోసం కృషి చేయటం జరిగిందన్నారు న్యాయవాది గండ్ర మోహన్ రావు ఆశ్రమ నిర్మాణం కోసం 50 లక్షలు ఇవ్వడం అభినందనీయమన్నారు గత ప్రభుత్వ హయంలో వృద్ధాశ్రమం నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి తో నిదులు మంజూరు చేయటం జరిగిందనీ సంఘం అభివృద్ధికి నిరంతరం తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈకార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట నర్సింగరావు నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు చెల్మెడ లక్ష్మి నర్సింహ రావు జువ్వాడి కృష్ణారావు హైకోర్టు న్యాయవాది గండ్ర మోహన్ రావు వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రావు ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ రావు వెలమ సంక్షేమ సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యాసాగర్ రావు సతీమణి సరోజినమ్మ



కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో బుధవారం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి సరోజమ్మ ఈకార్యక్రమంలో సరోజనమ్మ తో పాటు మెట్పల్లి మున్సిపల్ చైర్పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ వెంకటపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం పోరుమల గ్రామానికి చెందిన ఎడుమల తిరుపతిరెడ్డి కి ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ కాగా బుధవారం వారిని పరామర్శించిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి అనంతరం మేడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాసరావు తండ్రి రాజేశ్వరరావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వేములవాడ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఇట్టి పరామర్శలో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రాజా రత్నాకర్ రావు మాజీ సింగిల్ విండో చైర్మన్ మిట్టపల్లి భూమారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు సల్లూరి నారాయణ




# 121 మంది పెన్షనర్లకు సివిపి రికవరీ నిలుపుదల...



కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) 121 మంది పెన్షనర్లకు సివిపి (కమ్యూటెడ్ వాల్యు పెన్షన్) రికవరీ నిలుపుదలకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణా పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు బుధవారం హైకోర్టు ఉత్తర్వుల ప్రతులను జిల్లా ట్రెజరీ అధికారిణి సోఫియా కు అందజేశారు ఈసందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 15 సంవత్సరాల పాటు పెన్షనర్ల నుంచి సివిపి రికవరీ చేయడంపై హైకోర్టులో తమ అసోసియేషన్ సభ్యులు 121 మంది తరపున కేసు దాఖలు చేయగా హైకోర్టు జస్టిస్ సుజొయ్ పౌల్ జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావు ల ధర్మాసనం పెన్షనర్లకు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంతో దాదాపు 4 నుంచి 7 లక్షల రూపాయల వరకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము తదితరులు పాల్గొన్నారు

# నూతన డిఎస్పి కి స్వాగతం పలికిన గోరుమంతుల ప్రవీణ్ కుమార్



మెట్ పల్లి నవంబర్ 13 (వుదయం విలేఖరి) మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారిగా నూతనంగా బదిలీపై వచ్చిన డిఎస్పి అడ్డూరి రాములు కు పూల బొకేతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్పల్లి మండల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం వేంపేట్ కోశాధికారి మ్యాదరి శివాగ్ని నాయకులు గన్యారపు హరీష్ లు పాల్గొన్నారు

# ఎన్యూమరేటర్ల సంఖ్యను పెంచాలి...

**-తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్**



కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వే కోసం ప్రభుత్వం వెంటనే ఎన్యూమరేటర్ల సంఖ్యను పెంచాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఒక్కొక్క కుటుంబానికి గంట పైన సమయం పడుతున్నందున ఉదయం పాఠశాల నడిపి మధ్యాహ్నం సర్వేలో పాల్గొనడం సాధ్యపడదని దీని వల్ల కేవలం రోజుకు ఐదు నుండి ఆరు కుటుంబాలు మాత్రమే క్షేత్ర స్థాయిలో సర్వే చేయడం సాధ్యమవుతుందని పవన్ కుమార్ అన్నారు ఒక ఎన్యూమరేటర్ కి కేవలం 100 కుటుంబాల వరకు మాత్రమే సర్వే సాధ్యమవుతుందని కనుక ప్రభుత్వం ఆలోచించి వెంటనే ప్రతి వంద కుటుంబాలకి ఒక ఎన్యూమరేటర్ నియమించి సర్వే లక్ష్యాలను కాపాడాలని పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అధికారులు ఒత్తిడి చేసి సర్వే చేయించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రజల విస్తృత ప్రయోజనాలు నెరవేరకుండా పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రతి వంద కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ని నియమించాలని పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈసమావేశంలో టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్ ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ విజయానందరావు గంగుల రణధీర్ తూడూరి సతీష్ గౌడ్ కోరుట్ల రాజ్ కుమార్ మంచికట్ల లక్ష్మీకాంత్ సిరాజ్ భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ...

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**





కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) బుధవారం కోరుట్ల మండలం అయిలాపూర్ ధర్మారం గ్రామాలలో ఫ్యాక్స్ ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ దొడ్డు ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని తనిఖీ చేశారు సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని తెలుసుకున్నారు పలు రికార్డు లను పరిశీలించారు ధాన్యము కుప్పలు మ్యాచ్ రు వచ్చిన వెంటనే తూము వేసి రైస్ మిల్లకు తరలించాలని సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు పక్రియను చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈకార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకరర్ రెడ్డి ఎమ్మార్వో డిఆర్డిఓ రఘు వరుణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన

**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**




కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు బుధవారం రోజున కోరుట్ల మండలం అయిలాపూర్ మెట్ పల్లి మండలం ఆరపేట్ గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు ఈసందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు అలాగే ఇప్పటి వరకు ఎంత మంది కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేశారనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈకార్యక్రమంలో ఆర్డీవోలు జీవాకార్ రెడ్డి శ్రీనివాస్ తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రవీంద్ర ప్లే స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు...




కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో గల రవీంద్ర ప్లే స్కూల్లో నవంబర్ 14బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు అంబరాన్నంటిన రితిలో నిర్వహించారు బుధవారం రవీంద్ర ప్లే స్కూల్ లో నిర్వహించిన ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు కిషన్ పాఠశాల డైరెక్టర్స్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు వివిధ దేవతల స్వాతంత్ర సమరయోధుల కార్టూన్ పక్షులు వివిధ జంతువుల వేషధారణలు చిన్నారులు రైతు ప్రాముఖ్యత అమ్మ నాన్న గొప్పతనాన్ని గుర్తు చేసిన నాటికలు పోషకులను మంత్రముగ్ధులను చేశాయి ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బి శ్రీధర్ రావు బి హరిచరణ్ రావు జె రాజు జె మౌనిక లతో పాటు పోషకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు


# ఎమ్మెల్యే సంజయ్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా విచ్చేసిన డాక్టర్ ప్రమోద్ కుమార్ బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ నీలారపు శ్రీనివాస్ సూపర్వైజర్లు నాగభూషణం ధనుంజయ్ సిబ్బంది తదితరులు

# ప్రశాంతంగా గ్రూప్- 3 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి...

**-తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి**
**-నవంబర్ 17న రెండు సెషన్స్ 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ...**
**-గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన టి జి ఎస్ పీ ఎస్ సి చైర్మన్**

కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) గ్రూప్ 3 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షా ఏర్పాట్లు సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల 30నిమిషాల వరకు రెండు సెషన్లు నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు చైర్మన్ సూచించారు గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల వివరాలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు ఇతర ముఖ్యమైన సామాగ్రి స్ట్రాంగ్ రూమ్ లో స్టోర్ చేయాలని తెలిపారు పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం సెషన్ లో 1 గంటల 30 నిమిషాల నుంచి అనుమతించడం జరుగుతుందని పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు మూసి వేస్తామని దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని చైర్మన్ సూచించారు పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని చైర్మన్ సూచించారు పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని ఎక్కడ ఎటువంటి పొరపాటు రాకుండా చూసుకోవాలన్నారు ప్రతి 3 నుంచి 4 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని చైర్మన్ సూచించారు గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు వీలుగా

జాయింట్ రూట్ అధికారులను నియమించాలని ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారులు గానీ నియమించాలని ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ బీ సత్య ప్రసాద్ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి అఖిల భారత సహకార వారోత్సవాలు...

కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు నేడు (14 11 2024) న ప్రారంభమవుతున్నాయి వారం రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలను జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం నాడు ప్రారంభిస్తారని జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు భారత తొలి ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14 నుంచి సహకార వారోత్సవాలు నిర్వహిస్తారు ఈసారి సహకార వారోత్సవాలకు “వికసిత భారత్ ను నిర్మించడంలో సహకార రంగ పాత్ర “ను ప్రధాన నేపధ్యంగా తీసుకున్నారు జగిత్యాల జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార వారోత్సవాల అరంభకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్నారు వీరితో పాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఇతర ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు వారం రోజుల పాటు జిల్లాలో వివిధ సంఘాలలో నిర్వహించే సహకార వారోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి

సెప్టెంబర్ 14 న జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో సహకార మంత్రిత్వ శాఖ చొరవ పాత్ర అనే అంశాన్ని చర్చిస్తారు నవంబర్ 15 న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ భూపతిపూర్ లో నిర్వహించే కార్యక్రమంలో సహకార సంస్థలో ఆవిష్కరణ సాంకేతికత సుపరిపాలన అన్న అంశాన్ని చర్చిస్తారు నవంబర్ 16న నిర్వహించే కార్యక్రమంలో వ్యవస్థాపకత ఉద్యోగ కల్పన నైపుణ్యాభివృద్ధి ప్రోత్సహించడంలో సహకార సంఘాల పాత్ర అనే అంశాన్ని చర్చిస్తారు ఇ%శీ%దుకు జగిత్యాలలోని “అన్నపూర్ణ మండలం పరస్పర సహాయాక పొదుపు పరపతి సమైక్య సంఘం వేదిక కానుంది నవంబర్ 17న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొడిమ్యాల నిర్వహించే కార్యక్రమంలో సహకార సంస్థలను వ్యాపార అభివృద్ధి సంస్థలు గా మార్చడం అనే అంశంపై చర్చిస్తారు సెప్టెంబర్ 18న మెట్పల్లి విశాల సహకార పరపతి సంఘం లో నిర్వహించే కార్యక్రమంలో సహకార సంఘాల మధ్య సహకారము పెంపొందించడం అనే చర్చిస్తారు నవంబర్ 19 న జగిత్యాల పట్టణ మహిళా సమైక్య జగిత్యాలలో నిర్వహించే కార్యక్రమములో మహిళలు యువత బలహీన వర్గాలకు సహకార రంగం అనే అంశాన్ని చర్చిస్తారు నవంబర్ 20న సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వెల్గటూర్ లో నిర్వహిస్తారు ఈ క్రమంలో సుస్థిర అభివృద్ధి సాధించుటకు నూతన ప్రపంచ ఆవిష్కరణ దిశగా తీసుకు వెళ్లడంలో సహకార సంఘాల పాత్ర అనే అంశాన్ని చర్చిస్తారు జిల్లాలో నిర్వహించే సహకార వారోత్సవాల్లో సహకార వాదులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా సహకార అధికారి సి హెచ్ మనోజ్ కుమార్ ప్రకటనలో తెలిపారు

# గ్రూప్ 3 పరీక్షల నేపథ్యంలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్స్ కు శిక్షణ కార్యక్రమం.



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13, ( వుదయం జిల్లా ప్రతినిధి )ఈనెల 17, 18 తేదీలలో నిర్వహించబోయే గ్రూప్ 3 పరీక్షల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గ్రూప్ 3 పరీక్ష జిల్లా పోలీస్ నోడల్ ఆఫీసర్ శ్రీ ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ మరియు రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నరసింహం ఆధ్వర్యంలో పోలీస్ బయోమెట్రిక్ ఆఫీసర్ ఎన్ మార్కండేయ, అసిస్టెంట్ పోలీస్ బయోమెట్రిక్ ఆఫీసర్స్ శ్రీను, సందీప్ ద్వారా అసిఫాబాద్ మరియు కాగజ్నగర్ డివిజన్లో చీఫ్ సూపర్డెంట్స్ మరియు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్స్ కి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని బయోమెట్రిక్ ద్వారా పరీక్ష రాయబోయే అభ్యర్థిని గుర్తించడం చాలా ముఖ్యమని తెలియజేశారు. దీనికోసం అని ప్రత్యేకంగా అసిఫాబాద్ మరియు కాగజ్నగర్ చీఫ్ సూపరిడెంట్స్ మరియు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్స్ 58 మందికి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. బయోమెట్రిక్ తీసుకునే సమయంలో ఎదురయ్యే సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు , పాటించవలసిన నియమాల గురించి వారికి సవివరంగా తెలియజేయడం జరిగింది.

# ఏఎస్ఐ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు.



కొమురం భీం అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13, ( వుదయం జిల్లా ప్రతినిధి )అసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న గులాం మక్సుద్ హైమద్ గారు గుండెపోటుతో 14 అక్టోబర్ 2024 న మరణించారు.
మరణించిన ఏఎస్ఐ గులాం మక్సుద్ హైమద్ కుటుంబానికి ఈ బుధవారం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ తన కార్యాలయంలో రెండు లక్షల పదమూడు వేల నూట ఎనభై ఐదు రూపాయల విలువచేసే పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తరపున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అదేవిధంగా కుటుంబంలో అర్హత గల వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని ఎస్పీ హైమద్ కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు. అదేవిధంగా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ లో సభ్యత్వం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అంజన్న, జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్చార్జి ఏ ఆర్ ఎస్ ఐ ,హైమద్ భార్య , కుమారుడు పాల్గొన్నారు.

# రైతులకు అండదండగా ఉండండి.

## ఎమ్మెల్యే హరీష్ బాబు.



బెజ్జూర్ నవంబర్ 13, ( వుదయం జిల్లా ప్రతినిధి ) కాగజ్ నగర్ డివిజన్ కు నూతనంగా నియమితులై విధుల్లో చేరిన ఐదుగురు వ్యవసాధికారులు మర్యాదపూర్వకంగా బుధవారం సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గ రైతాంగానికి చేదోడు వాదోడుగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో డిఏఓ శ్రీనివాసరావు, ఏవో రామకృష్ణ,గిరీషన్, కార్తీష, ప్రేమలత, మనీషా, నాగరాజు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియలో ప్రతి కుటుంబం వివరాలు నమోదు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి.





దహెగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13, ( వుదయం జిల్లా ప్రతినిధి ) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో జిల్లాలోని ప్రతి కుటుంబం వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని దహేగాం మండలం బిబ్రా గ్రామపంచాయతీలో కొనసాగుతున్న కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే తీరును కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, దహేగాం మండల తహసిల్దార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలో పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. నిర్దేశించిన ఫారంలో ప్రతి అంశాన్ని ప్రజల వద్ద నుండి తప్పనిసరిగా సేకరించాలని, అందుబాటులో లేని వారి ఇంటికి మరొకసారి తప్పనిసరిగా వెళ్లాలని, ఒక్క కుటుంబం కూడా మినహాయింపు కాకూడదని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, సర్వే లక్ష్యాన్ని సాధించవలసిన బాధ్యత ఎన్యుమరేటర్లపై ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట లో హోరా హోరీగా గురుకుల జోనల్ స్థాయి క్రీడలు

యాదాద్రి భువనగిరి/రాజాపేట నవంబర్ 13 వుదయం ప్రతినిధి : రాజాపేట గురుకుల విద్యాలయంలో బుధవారం జరిగిన పదవ జోనల్ స్థాయి క్రీడల పోటీలు ఉత్తేజనిస్తూ ఉత్సాహంగా జరిగాయి. మూడవరోజు వాలీబాల్ అండర్-19 ఫైనల్ మోత్కూరు జట్టు పై రాజపేట జట్టు ఘనవిజయం సాధించంగా, ఖోఖో ఫైనల్ అండర్-14 ఫైనల్ లో హుజూర్ నగర్ పై మునగాల జట్టు ఘనవిజయం సాధించింది. టెన్నికాయిట్ ఫైనల్ డబుల్ అండర్-14 నకిరేకల్ జట్టుపై స్టేషన్ ఘనాపూర్ జట్టు విజయం సాధించింది. టెన్నికాయిట్ ఫైనల్ అండర్-17 అనుముల జట్టుపై స్టేషన్ ఘనాపూర్ జట్టు విజయం సాధించింది. టెన్నికాయిట్ అండర్-19 ఫైనల్ భువనగిరి జట్టుపై స్టేషన్ ఘనాపూర్ జట్టు ఘన విజయం సాధించింది. బాల్ బ్యాడ్మింటన్ అండర్-17 ఫైనల్ చందూరు జట్టుపై మిర్యాలగూడ జట్టు విజయం సాధించింది. బాల్ బ్యాడ్మింటన్ అండర్ -19 ఫైనల్ స్టేషన్ ఘనాపూర్ జట్టు పై మిర్యాలగూడ జట్టు విజయం సాధించింది. అథ్లెటిక్స్ లో విజయం సాధించిన జట్లకు స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు బహుమతులు బహుకరించారు. ఈ క్రీడ పోటీలను జోనల్ ఆఫీసర్ విద్యా రాణి,డి సి ఓ జగదీశ్వర్ రెడ్డి,స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్, పి డి వెంకటేశ్వర్లు,సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు,జెవిపి శోభ రాణి,పి. ఈ. టి.శృతి తదితరులు పర్యవేక్షించారు.





# కొనుగోలు కేంద్రాలు వేగవంతం చేయాలి...

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను నిండా ముంచాడని ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ఇచ్చిన తేదీలలో రైతు రుణమాఫీ చేయక మోసపూరిత ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రజల్లో నిలిచాడని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ రైతులకు ఇస్తామన్న రైతు రుణమాఫీ రైతుబంధు రైతు భీమా అమలు చేయక పూర్తిస్థాయిలో రైతులను నిండా ముంచారని కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల సుమారు సగం ధాన్య వరకు రైతులు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసి ఉన్న ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు రైతుల పడుతున్న కష్టాలను చూసి ఓర్వలేక పాదయాత్ర చేస్తే దానిపై రాద్ధాంతం చేయడం తగదన్నారు ప్రతిపక్షంలో ఉన్న మేము హుందాగా ప్రవర్తిస్తే అధికారంలో ఉన్న నేతలు మాపై లేనిపోని అపోహాలు లేపి ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేయడం తగదన్నారు ఇప్పటికైనా ప్రజా అభివృద్ధి సంక్షేమపై దృష్టి సారించాలని కోరారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు నాయకులు ఫహీం అన్వర్ అతిక్ ప్రభు మోహన్ రెడ్డి సురేందర్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూజివీడు "శ్రీ అన్నపూర్ణ" తో అధిక దిగుబడి

## -రైతు అనివేణి శ్రీనివాస్.





దండేపల్లి, నవంబర్ 13:( వుదయం ప్రతినిధి): నూజివీడు "శ్రీ అన్నపూర్ణ-7373" వరి పంటతో రైతుకు అధిక దిగుబడి లభిస్తుందని వరి పంట క్షేత్ర ప్రదర్శనలో పంట సాగు చేసిన రైతు అనివేణి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని నాగ సముద్రం గ్రామంలో నూజివీడు అధ్వర్యంలో వరి పంట పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు.
ఈ సందర్భంగా సాగు రైతు అనివేణి శ్రీనివాస్ మాట్లాడుతూ. రైతులందరూ నూజివీడు వారి "శ్రీ అన్నపూర్ణ-7373" వరి విత్తనాలు వాడడం వల్ల రైతులకు అధిక లాభం జరుగుతుందని అన్నారు. అనంతరం కంపెనీ ప్రతినిధి రాజాబాబు మాట్లాడుతూ. నూజివీడు "శ్రీ అన్నపూర్ణ-7373" వరి పంట వేయడంతో రైతులు అధిక లాభం పొందుతారు అని అన్నారు. అంతేకాకుండా "శ్రీ అన్నపూర్ణ" అనే వరి రకం పెద్ద గోలుసు, తో 140 రోజుల కాలంలో పంట చేతికి వస్తుందని " శ్రీ అన్నపూర్ణ-7373" అనే సూపర్ ఫైన్ సన్న రకం లో అందుబాటులో ఉంటుందన్నారు. నూజివీడు శ్రీ అన్నపూర్ణ తో సాగు ఖర్చు కూడా తగ్గుతుందని రైతులకు సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఎండీఓ వేణుగోపాల్, డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన...

## జిల్లా ఆదనపు కలెక్టర్ బిఎస్ లత

కోరుట్ల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) బుధవారం జగిత్యాల జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకులు జరగకుండా పాటించాలని అధికారులను ఆదేశించినారు ఆరబెట్టిన ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులను సూచించారు తప్ప తాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లు మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు కథలాపూర్ మండలంలోని సిరికొండ కథలాపూర్ దుంపేట తాండ్రియాల గంభీర్పూర్ బొమ్మెన ఐకెపి పాక్స్ సెంటర్ లను సందర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో పాటు తహసిల్దార్ సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## -న్యాయమూర్తి అసదుల్ల షరీఫ్






లక్షెట్టిపేట,నవంబర్ 13:( వుదయం ప్రతినిధి ):- అందరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ అన్నారు. బుధవారం పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్నతనంలోనే రాజ్యాంగం, చట్టాలు తెలిసి ఉంటే సమాజంలో ఉత్తమ పౌరులుగా రాణించవచ్చన్నారు. ప్రతి కుటుంబంలోని పెద్దలకు కూడా విద్యార్థులు చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు కూడా చట్టాలపై విద్యార్థులతో పరిస్థితులకు అనుగుణంగా వివరించాలన్నారు. ముఖ్యంగా బాలల హక్కులపై అవగాహన కల్పించి మంచి సమాజ నిర్మాణానికి దోహదపడాలని సూచించారు. అనంతరం పలు బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ జీ పీ సత్యం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్, న్యాయవాదులు రాజేశ్వర్ రావు, కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్, కోమిరెడ్డి సత్తన్న,ప్రదీప్, ప్రకాశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ తుపాకీతో బెదిరించిన దుండగులు

లక్షెట్టిపేట నవంబర్ 13 :( వుదయం ప్రతినిధి ):- పట్టణంలోని ఉత్కూర్ సమీపంలో మెరుగు లక్ష్మీరాజం అనే వ్యక్తిని ఈనెల 10వ తారీకు రాత్రి ఇద్దరు గుర్తు తెలివని దుండగులు బొమ్మ తుపాకీ తో బెదిరించారు. బాధితుడు కరీం నగర్ చౌరస్తాలోని మారుతి వైన్స్ లో క్యాషియర్ గా పనిచేస్తాడు. ఆదివారం రాత్రి 10.30నిమిషాలకు పని ముగించుకొని ఉత్కూర్ చౌరస్తాలో ఉండే తన యజమానికి డబ్బులు అప్పజెప్పడం కోసం బైక్ పై వచ్చి ఇంటి ముందు బండి అపగానే ముసుగు ధరించిన ఇద్దరు వక్తులు వచ్చి వెనకాల బొమ్మ తుపాకీ పెట్టి బెదిరించగా బాధితుడు అరిస్తూ ఓనర్ ఇంట్లోకి పరిగెత్తడంతో దుండగులు పారిపోయారని బాధితుడు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

# అంతులేని కష్టం... అందాలి సాయం



లక్షెట్టిపేట నవంబర్:( వుదయం ప్రతినిధి ):- మున్సిపాలిటీ పరిధిలోని గోదావరి రోడ్ లో నివాసం ఉండే అబ్దుల్ కరీం గత మూడు నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. బాధితుడు పట్టణంలో ప్రైవేట్ డ్రైవర్ గా పని చేసుకుంటూ చాలీచాలని ఆదాయంతో తన భార్య అయిదుగురు పిల్లల్ని పోషిస్తున్నాడు.. బాధితునికి క్యాన్సర్ వ్యాధి వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించాలని, మీరు పెద్ద కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు..
. మానవత దృక్పథంతో సాటి మనిషికి ఎంతోకొంత తనవంతుగా సహాయం అందించాలని, ఫోన్ పే, గూగుల్ పే ద్వారా 9908557512 నెంబర్ కు సహాయం అందించవచ్చని కోరారు..

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నూనె కుమార్



కొండపాక ,నవంబర్13(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన సంపంగి లక్ష్మి కి 45000 వేలు, రాంపల్లి గ్రామానికి చెందిన వూడెం ప్రజ్వల కు17000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయినా చెక్కులను కొండపాక మండల బిఆరెస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టరు యాదవ రెడ్డి కృషితో నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి చేకూరెందుకు సహాయపడుతున్నామన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతు వైద్యానికి ఏదైనా ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటే చికిత్స కు ముందు అయితే ఎల్ఓసి ద్వారా ఆర్థిక నిధులు సమకూరెందుకు అవకాశం ఉన్నదని, ఒకవేళ చికిత్స జరిగిన తర్వాత అయితే సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉన్నదని ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బారాస యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడుబాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, నాయకులు బసవరాజు నవీన్ చందు, గాధగోని రాకేష్ గౌడ్, ఆరెళ్ళ అఖిల్ గౌడ్, దయ్యాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కై ఖాళీ బిందెలతో నిరసన

మెదక్, ( 2024 నవంబర్ 13 వుదయం ప్రతినిధి : త్రాగునీరు లేక ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన మహిళలు. మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో బుధవారం రోజున మైసమ్మ గల్లీ కాలనీ వాసులు కాళి బిందెలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గత కొంత కాలంగా కాలనీలో త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నామని, వేరొక చోట నుండి నీటిని తెచ్చుకుంటే సమస్యలు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వచ్చి కాలనీలో నీటి ఎద్దడి తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



# తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో కార్తీక శోభ



నర్సాపూర్ నవంబర్ 13 (వుదయం ప్రతినిధి ) మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ తునికి నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం సాయంత్రం కార్తీక మాసం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేకంగా దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు తరలివచ్చి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పొదల్లో శిశువును వదిలేసి వెళ్లిన గుర్తు తెలియని వాళ్ళు



కొండపాక ,నవంబర్13(వుదయం ప్రతినిధి): అపుడే జన్మించిన పాపను గుర్తు తెలియని వ్యక్తులు దుద్దెడ గ్రామ%శీ%లోని చెట్ల పొదల్లో పడవేసి వెళ్లారు అన్నా విషయం దుద్దెడ తాజా మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ ద్వారా తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ మల్లేష్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి '108' కాల్ సెంటర్ లోవున్నా డాక్టర్ దుర్గాప్రసాద్ సమాచారం అందించి అతడి సలహాలు, సూచనలు పాటిస్తూ పాపకు ప్రాథమిక చికిత్స అందిస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆసుపత్రిలో వున్నా డ్యూటీ డాక్టర్ గ్రీష్మ, ఆసుపత్రి సిబ్బందికి పాపను సురక్షితంగా అప్పగించారు.

# ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మెదక్, ( 2024 నవంబర్ 13 వుదయం ప్రతినిధి : నిజాంపేట లో పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యల వెంటనే పరిష్కరించాలని ఆర్డీఓ రమాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించి పలు రికార్డు లను పరిశీలించారు, అనంతరం స్థానిక తహసీల్ కార్యాలయం శిథిలావస్థలో ఉన్నందున నూతంగా ఏర్పాటు అవుతున్న అద్దె భవనాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు, రవాణా పై ఆర్డీఓ ను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. అలాగే మండల కేంద్రములోని 8వ వార్డులో సమగ్ర కుటుంబ సర్వేను



డీపీఓ యాదయ్య పరిశీలించి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఎనుమారేటర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీఓ రాజిరెడ్డి, ఎంపీఓ ప్రవీణ్, ఆర్ఐ ప్రీతి, కార్యదర్శి నర్సింలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శరవేగంగా శివాలయ నిర్మాణ పనులు



జిన్నారం మండల మండల ,నవంబర్13(వుదయం ప్రతినిధి): కేంద్ర సమీపంలోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయం నిర్మాణ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. దాతల నుంచి సేకరించిన విరాళాలతో ఆలయం చుట్టూ కాంక్రీట్ సిమెంట్ రోడ్డు పనులు బుధవారం పూర్తయ్యాయి. ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో త్వరితగతిన పనులు జరుగుతున్నాయి. ఆలయ నిర్మాణంలో భాగస్తులైన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# సాగునీటి ప్రాజెక్టుల కావలసిన భూసేకరణ సర్వేను వేగవంతం చేయాలి,

### అదనపు కలెక్టర్ కే సీతారామారావు

నాగర్ కర్నూల్ నవంబర్ 13(వుదయం ప్రతినిధి) మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, మార్కండేయ, అచ్చంపేట ఎత్తిపోతల పథకం సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణలను వేగవంతంగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు రెవిన్యూ అధికారులను ఆదేశించారు.

బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నీటిపారుదల రెవెన్యూ అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులపై సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..... మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా కల్వకుర్తి, వెల్దండ, వంగూర్ చారగొండ, తాడూరు, తెల్కపల్లి మండలాల్లో కొనసాగుతున్న ప్యాకేజీలు 27వ,28వ,29వ,30వలో గల 143 ఎకరాల



భూసేకరణ సర్వే పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణను రెవెన్యూ అధికారులు, సాగునీటి ప్రాజెక్టుల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో భూములు కోల్పోతున్న రైతులకు అందవలసిన నష్టపరిహారాన్ని వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, ఎస్సీ సత్యనారాయణరెడ్డి, ఈఈలు, డీఈలు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, కేఎల్ఐ డిటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 13(వుదయం ప్రతినిధి) ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేది వరకు నిర్వహించనున్న 71వ అఖిల భారత సహకార వారోత్సవాలపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సహకార శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించనున్న వారోత్సవాలను విజయవంతం గా నిర్వహించాలని క్లస్టర్, మానిటరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం "వికసిత భారత్" నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర అనే అంశంపై వారోత్సవకార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు తెలిపారులు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు జరుగనున్న కార్యక్రమాల షెడ్యూల్ కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి చేసే సేవయే, దేవునికి చేసే సేవ"-

### అదే శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వర్తించే "నారాయణ సేవ"

హన్మకొండ నవంబర్ నారాయణ సేవ అంటే ఆకలితో అలమటించేవారికి భక్తితో, వినయంతో అన్నం పెట్టడం, చలితో బాధపడేవారికి బట్టలు, చద్దర్లు ఇవ్వడం, ఎండవేడికి తట్టుకోలేనివారికి, చెప్పులు-గొడుగులు ఇవ్వడం, నీటితో దాహం తీర్చడం. అలాంటివారిని గుర్తించి వారిచెంతకు వెళ్లి సేవలు చేయడం భగవత్సేవగా భావించి ఈ రోజు కార్తీక మాసం ద్వాదశి శుభదినాన హనుమకొండ శ్రీరామకృష్ణ సేవా సమితి నారాయణ సేవా కార్యక్రమం నిర్వహించింది. సేవా సమితి ధర్మకర్తలు చిదర అంజనీ దేవి, పడిదల అనిత ఆర్థిక సహకారంతో ఈరోజు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రదేశాల్లో నారాయణులను గుర్తించి ఆకలిని తీర్చడం, చలిని తట్టుకునే చద్దర్ల పంపిణీతో అత్యవసర సేవలందించడం జరిగింది. నేటి నారాయణ సేవలో సేవా సమితి సభ్యులు కేవీ రావు, గోరంటల స్వరూప, బోయినపల్లి పార్వతి, లక్ష్మీ రావు, చిర్ర సరోజన, ఆటో రమేష్ పాల్గొనడం అభినందనీయమని, ఇతరత్రా ప్రదేశాల్లో కూడా శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో "నారాయణ సేవ" అత్యుత్తమ సేవలను కొనసాగిస్తామని సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించాలి

### ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి జి. వెంకటరమణ

నాగర్ కర్నూల్ నవంబర్ 13(వుదయం ప్రతినిధి) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము,రెండవ సంవత్సరం మరియు ఫెయిల్ అయిన అన్ని గ్రూపుల సాధారణ విద్యార్థులు మరియు వృత్తి విద్యా కోర్సు లలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులు మార్చ్ 2025లో జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఈ నెల నవంబర్ 26 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు సంబంధిత జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఫీజుచెల్లించలని ఇంటర్మీడియట్



విద్యాఅధికారి జి.వెంకటరమణ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 100 రూపాయల అపరాధ రుసుము తో డిసెంబర్ 4 వరకు,500 రూపాయల ఫైన్ తో డిసెంబర్11 వరకు,1000 రూపాయల ఫైన్ తో డిసెంబర్ 18 వరకు,2000 రూపాయల ఫైన్ తో డిసెంబర్ 27 వరకు విద్యార్థులు ఫీజు చెల్లించ గలరని నాగర్ కర్నూల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి. వెంకటరమణ తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఫీజుతోపాటు కావలసిన ధృవపత్రాలు అందజేయాలని ఆయన సూచించారు.

# జిల్లాలో గ్రూప్%-% 3 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ,

### జిల్లాలో 33 కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలు, పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు 9,478, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ నవంబర్ 13(వుదయం ప్రతినిధి) బుధవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, తన కార్యాలయం నుండి, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గ్రూప్ 3 పరీక్షల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డిఇఓ గోవిందరాజులు తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ, %శాా%. జిల్లాలో 9,478, మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 33 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,

ఇందులో పిడబ్ల్యుడి అభ్యర్థుల కోసం 03 కేంద్రాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 9,478, మంది అభ్యర్థుల లో 5453 మంది పురుషులు,4025 మహిళా అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారనీ గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల్లో కావాల్సిన మౌలిక





సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష నిర్వహణ కొరకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేవట్టామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్విస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, కి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వివరించారు.

# ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు తక్షణమేపరిష్కరించాలి.

### బి. ఎస్. ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

నాగర్ కర్నూల్ నవంబర్ 13(వుదయం ప్రతినిధి) బుధవారం నాడు బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో తెల్కపల్లి మండలం లోని కార్వంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను సందర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి కె .రామకృష్ణ మాట్లాడుతూ....ఈ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పైన చిన్న చూపు చూపి స్తుంది అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదిలో పై కప్పు పెచ్చులు ఊడి కిందపడుతున్న ఇప్పటికీ జిల్లా విద్య అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరమని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు అంతా పేద, మధ్యతరగతి,వెనుకబడిన



తరగతులకు చెందిన విద్యార్థులే వీరు రైతుల పిల్లలు, కూలీల పిల్లలు,రెక్క ఆడితే డొక్కాడని పెద విద్యార్థులు అయినందుకే ఈ ప్రభుత్వాలకు పట్టదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదే విధంగా విద్యార్థులకు వర్షం పడితేఎప్పుడు కూలి పోతుందోఅని విద్యార్థులు పాఠశాలకు సరిగా రాక పోవడం వలన భోధన తరగతులు సరిగా నిర్వహణ జరుగపోతే భవిష్యత్తులో ఈ విద్యార్థులు గ్రూప్1,గ్రూప్2 వివిధ కాంపిటేటివ్ పరీక్షలు రాసినప్పుడు పూర్తి స్థాయిలో ఫలితాలు రాక ఈ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో చేతులు దులిపి వేసుకున్నది,కాబట్టి నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం అయిన పేద , మధ్యతరగతి విద్యార్థుల పట్ల ఆలోచించి ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కనీసం మైనర్ రిపేర్లు అయినా చేయించి విద్యార్థులకు రక్షణ కల్పించి,న్యాయం చేయాలని ఆయన అన్నారు. లేని యెడల అన్ని విద్యార్థి సంఘాలు,ప్రజాసంఘాలు కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు సాయిబాబు,నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పెన్షనర్లకు నగదు రైతు వైద్యాన్నిఅందించాలి

### టీఎస్ జిఆర్ఈఏ రాష్ట్ర కార్యవర్గం వర్గం డిమాండ్

హైదరాబాద్ నవంబర్ 13 : అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పెన్షనర్లకు నగదు రైతు వైద్యాన్నిఅందించాలి వెంటనే అమలు చేయాలి టీఎస్ జిఆర్ఈఏ రాష్ట్ర కార్యవర్గం వర్గం డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం బడి చౌడిలోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి విశ్వనాథం అధ్యక్షతన జరిగినది. రాష్ట్ర సెక్రటరీ జనరల్ .చంద్రశేఖర్ గత కార్యవర్గ సమావేశం నిర్ణయాలను సమావేశంలో సభ్యులకు వి [redacted] కార్యవర్గ సభ్యులు ఎజెండా అ [redacted] లు తీర్మానాలు చేశారు. పెన్షనర్లు



తీవ్రమైన అనారోగ్య సమస్యలతో నిత్యం సతమాతమవుతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్లు అందరికీ అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో నగదురైత వైద్య వైద్యం అందించడానికి సత్వరమే నిర్ణయం తీసుకొని అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. నగదు రైత వైద్యం అందించడంలో తగు చర్యలు . గైకొనున్నట్లయితే గత కార్యవర్గ సమావేశంలో నిర్ణయం మేరకు డిసెంబర్ 20న హైదరాబాదులోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద వేదాద్రి మంది పెన్షనర్లతో నిరసన దీక్షను నిర్వహించాలని నేటి కార్యవర్గ సమావేశం తీర్మానించినట్లు రాష్ట్ర సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి , ఆరోగ్యశాఖ మంత్రి మరియు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఈ విషయంలో వెంటనే స్పందించి వయోవృద్ధులైన పెన్షనర్లకు నగదురహిత వైద్యం అందించడం తమ సామాజిక బాధ్యతగా భావించి రాష్ట్రంలోని పెన్షనర్ లందరికీ నగదు రహిత వైద్యాన్ని అందించుటకు వెంటనే చర్యలు చేపట్టి పెన్షనర్లకు న్యాయం చేయాలని సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

# టీకా కరణ ప్రధాన లక్ష్యం చిన్నారుల్లో 12 ప్రాణాంతక వ్యాధులను నివారించడం

## చిన్నారులకు సంపూర్ణ టీకా కరణ మన లక్ష్యం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్య లక్ష్మి

హైదరాబాద్,నవంబర్13(వుదయం ప్రతినిధి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా జిల్లాలోని వైద్యాధికారులకు మరియు పర్యవేక్షణ సిబ్బందికి ఒక రోజు టీకాకరణ పై వర్క్ షాప్ బుధవారం నాడు జిల్లా కలెక్టర్ భవన సమావేశ హాల్ లో నిర్వహించారు.





ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ వైద్య సిబ్బంది గర్భవతులను నమోదు చేసుకున్న వెంటనే ధనుర్వాత టీకాను,పుట్టిన చిన్నారి నుంచి 16 సంవత్సరాల వయసు వరకు 12 ప్రాణాంతక వ్యాధులు రాకుండా 100 శాతం టీకా కరుణ లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ టీకాలను ప్రతి తండా,గ్రామములో,పట్టణంలోని వార్డులలో ముందస్తు ప్రణాళిక ప్రకారము నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏ.ఎన్.ఏం లు,ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది టీకా కరణ కార్యక్రమం నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు

.జిల్లా టీకా కరణ అధికారి డాక్టర్ కె. రవికుమార్ నాయక్ మాట్లాడుతూ వ్యాక్సిన్ లను భద్రపరచడం,కోల్డ్ చైన్ మెయింటైన్ చేయడం,జాతీయ ఇమ్యునైజేషన్ షెడ్యూల్, టీకా కరుణ వల్ల కలిగే దుష్పరిమానాలను ఏ విధంగా నివారించాలి,ఏ విధంగా అరికట్టాలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వివరించారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ అజహర్ మాట్లాడుతూ సమాజంలో ఏమైనా అనుమానిత పోలియో,తట్టు,రూబెల్లా, కోరింత దగ్గు,కంఠసర్పి, ధనుర్వాతము తదితర వ్యాధులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ,15 సంవత్సరాల చిన్నారుల్లో ఏమైనా అనుమానిత లక్షణాలు కనిపించిన వెంటనే జిల్లా టీకాకరణ అధికారికి వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈనెల12నుండి 28ఫిబ్రవరి 2025 సాన్స్ క్యాంపెయిన్ నిర్వహించాలని,దీన్ని ప్రధాన ఉద్దేశం చిన్నారుల లో న్యూమోనియా నివారించ డానికి,ప్రజలకు న్యూమోనియా లక్షణాలు, చికిత్స,నివారణ మార్గాలు తదితర విషయాలపై అవగాహన కలిగించి సమాజంలో న్యూమోనియా లేకుండా, ఎవరు కూడా న్యూమోనియాతో ఎవరు బాధపడకుండా ఉండాలని ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. మహిళా ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరినీ పరీక్షించి అవసరమైతే చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి పంపించి చికిత్స చేయించాలన్నారు,అందుకే న్యూమోనియా నివారణకు ముందస్తుగా పిల్లలందరికీ పి.సి.వి టీకా మూడు మోతాదులు ఇప్పించాలన్నారు. జన్మించిన చిన్నారులకు 6 వారాలకు,14 వారాలకు,9 నెలలు నిండిన తర్వాత3 మోతాదులు ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ఎం. వెంకట దాస్, డాక్టర్ తారా సింగ్, డాక్టర్ కృష్ణమోహన్, జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్యాధికారులు పర్యవేక్షక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియతో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 13(వుదయం ప్రతినిధి) దాన్యం కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురువారం వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారు లను ఆదేశించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో పౌర సరఫరాలు, సంస్థ, మార్కెటింగ్, సహకార శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ట్యాబ్ ఎంట్రీ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటిదశలో ఏర్పాటు చేయనున్న 169 కొనుగోలు కేంద్రాలను గురువారం వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీజన్ ప్రారంభమైందని అన్ని ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లుతో పాటు మాయిచ్చర్స్, తార్పాలిన్లు, తూకపు యంత్రాలు, ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మల్హార్ మండల పర్యటనలో టార్పాలిన్లు కనిపించలేదని అన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కేంద్రాలు రైతులు గుర్తించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు వేరువేరుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని, ఏదేని ఇబ్బంది వస్తే కొనుగోలు కేంద్రాల ఇంచార్జి ని భాద్యులను చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు రవాణా చేసేందుకు వాహనాలు ఏర్పాటుతో పాటు హమాలీలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఎప్పటికప్పుడు ఓపిఎమ్మెస్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 7 రకాల రిజిస్టర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు అప్రమత్తంగా వుంటూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మిల్లర్ల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని అన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని శాతం వచ్చిన తరువాత నేరుగా కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే విధంగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. 17 శాతం తేమ ఉండాలని , పరిమితికి మించి ఉండకుండా అలాగే మట్టి, తాలు లేకుండా చూడాలని అన్నారు.

చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా దాన్యం కొనుగోలు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ట్యాబ్ ఎంట్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ ను ప్రారంభించిన మేయర్, కమీషనర్.

కరీంనగర్ టౌన్ నవంబర్ 13 (వుదయం) కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ అభివృద్ధి లో భాగంగా బుధవారం రోజు 34 వ డివిజన్ గోదాంగడ్డ ధోభీ ఘాట్ ను కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. నగరపాలక సంస్థ ద్వారా 2 కోట్ల రూపాయల నిధులతో యాత్రీకృత ధోభీ ఘాట్ నిర్మాణం చేసి గతంలోనే ప్రారంభం చేశారు. సీఐజీ విద్యుత్ సమస్యను పరిష్కరించి బుధవారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్, మేయర్ యాదగిరి సునీల్ రావు అధునాతన యంత్రాలను ఆన్ చేసి యాంత్రీకృత ధోబీ ఘాట్ ను వాడుకలోకి తెచ్చారు. అనంతరం ధోభీ ఘాట్ లోని మూడు వాషింగ్ మిషన్లు, మూడు హైడ్రో ఎక్ట్రాక్టర్, రెండు టంబుల్ డ్రైయర్, సారీ రోలర్, బెడ్ షీట్ రోలర్, రెండు మ్యాన్వల్ ఐరన్ టేబుల్స్, రెండు వాక్యూమ్ ఐరన్ టేబుల్స్ యంత్రాల పనితీరును స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ వినియోగం పై రజక సంఘ నాయకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అధునాతన యాంత్రీకృత ధోభీ ఘాట్ లో ఒక గంటకు 240 దుస్తులు, ఒక్క రోజుకు 2500 దుస్తువులు వాషింగ్ చేస్కునేలా ధోబీ ఘాట్ లో నగరపాలక సంస్థ ద్వారా సౌకర్యం కల్పించారు. లో లెవల్ లో స్థలం అనుకులతను బట్టి మరో అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ ద్వారా నిర్మాణం చేసిన అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ ను సక్రమంగా వినియోగించుకొని కుల వృత్తిని కొనసాగించాలన్నారు. కుల వృత్తిని ప్రోత్సహించి రజకులు గర్వంగా బ్రతికేలా ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకూడదని నగరపాలక సంస్థ ద్వారా 2 కోట్ల నిధులతో మాడ్రన్ ధోబీ ఘాట్ నిర్మాణం చేశామని తెలిపారు. గతంలో రజక సహకార సంఘ సభ్యులు ఎల్ ఎండీ మరియు ఇతర చోట్ల బట్టలు ఉ తికి అష్ట కష్టాలు అనుభవించారని గుర్తు చేశారు. గంటల తరబడి నీటిలో నాని శారీరక శ్రమను కొల్పోవడంతో పాటు ఎన్నో రకాల చర్మ వ్యాదులకు గురయ్యారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు రజక సోధరులకు ఉండకూడదనే ఉద్దేశంతోనే అధునాతన యంత్రాలు మరియు ఇతర అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి ధోబీ ఘాట్ ను అందుబాటులోకి తెచ్చామని అన్నారు. గంటకు 240 బట్టలు వాష్ చేసే సౌకర్యంతో వాషింగ్ యంత్రాలను, టంబల్ డ్రైయర్ యంత్రాలను, సారీ, బెడ్ షీట్ రోలర్ ఐరన్ టేబుల్స్, వాక్యూమ్ ఐరన్ టేబుల్స్ యంత్రా సౌకర్యం కల్పించామని తెలిపారు. తక్కువ నీటి వినియోగం తో ఎక్కువ బట్టలు వాష్ చేసేలా సమయాన్ని ఆదా చేస్తూ ఎలాంటి శ్రమ లేకుండ కుల వృత్తిని చేస్కునే వెసులు బాటు కల్పించామని అన్నారు. అంతేకాక వాష్ చేసిన దుస్తువులు ఐరన్ చేస్కునేలా అధునాతన ఐరన్ టేబుల్స్ కూడ ఏర్పాటు చేశామన్నారు. గత కొద్ది రోజులుగా



ధోబీ ఘాట్ కు విద్యుత్ సమస్యతో ఇబ్బంది ఏర్పడినప్పటికీ ఆ సమస్యను త్వరితగతిన పరిష్కరించుకొని అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ పూర్తి స్థాయిలో వాడుకలోకి తెచ్చామని తెలిపారు. మంకమ్మతోట రజక సహకార సంఘంలోని 135 మంది సభ్యులకు నేటి నుండి ఆనందంగా కుల వృత్తి చేస్కునే వెసులు బాటు కలిగిందని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ నిర్మాణం చేసిన అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్ తెలంగాణ రాష్ట్రం లోనే పూర్తి స్థాయి సౌకర్యాలు కలిగిన అతిపెద్ద ధోబీ ఘాట్ అని అన్నారు. కరీంనగర్ నగరంలో లో లెవల్ లో మరో మాడ్రన్ ధోబీ ఘాట్ నిర్మాణం కు గతంలోనే చర్యలు చేపట్టామని తెలిపారు. స్థలం అందుబాటులో లేక ఆలస్యం అవుతుందని స్థలం కేటాయించాలని జిల్లా యంత్రాంగం ఉన్నతాధికారులను కోరామన్నారు. స్థలం కేటాయించిన అనంతరమే మరో ధోబీ ఘాట్ ను నగరపాలక సంస్థ ద్వారా నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు. వినియోగం లోకి వచ్చిన ధోబీ ఘాట్ ను జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. యంత్రాల వినియోగం కోసం ప్రత్యేకంగా ఆపరేటర్లను నియమించుకొని ఎక్కువ కాలం యంత్రాలు వాడుకలో ఉండేలా చర్యలు తీస్కోవాలని సూచించారు. ధోబీ ఘాట్ విద్యుత్ బిల్లులు, డిటర్జెంట్, లిక్విడ్స్ ఇతర ఏ అవసరమైన వస్తువులను నామినల్ చార్జులు తీస్కోని ఎవరికి ఇబ్బంది కలగకుండ నిర్వాహణ చేస్కోవాలని సూచించారు. ప్రస్తుతం కుల వృత్తులు చేసే వారి సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. అందులో ఎదురయ్యే సమస్యలకు బయపడి ఇతర మార్గాలను ఎంచుకొని జీవిస్తున్నారని అన్నారు. అలాంటి వారికి ప్రోత్సాహం అందించి గర్వంగా కుల వృత్తిని చేస్కునేలా నగరపాలక సంస్థ చర్యలు తీస్కుంటుందని తెలిపారు. మాడ్రన్ ధోబీ ఘాట్ నిర్మాణం తో మాకు ఆత్మ సంతృప్తి కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షకీరా అంజూమ్ బర్కత్ అలీ, రజక సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, డివిజన్ వాసులు ఉయ్యాల శ్రీనివాస్, ఉపేంధర్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 13(వుదయం ప్రతినిధి)రహదారి ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రహదారి ప్రమాదాలు నివారణ చర్యలపై పోలీస్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, పీఆర్, రవాణా,వైద్య, మున్సిపల్, ఆర్టీసీ, సింగరేణి తదితర అధికారులతో,జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా 2022 నుండి 2024 వరకు జరిగిన రహదారి ప్రమాదాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న 14 ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్స్ గుర్తించామని అన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు నివారణకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించి తగురక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాలకు గురయ్యే ప్రధాన ప్రాంతాలైన స్కూల్ జోన్లు, రహదారి మలుపులు, జనసంచార రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. వాహనాలు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరంతరం తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. సింగరేణి, కెటిపిపి మరియు ఇసుక రవాణా చేయు వాహనాలు అధికతోడు, వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలను కాపాడటం మన భాధ్యతని, రోడ్డు భద్రత, నిబంధనలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించొచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి రహదారి భద్రతా చర్యలకు సహకరించడంతో వేగ నియంత్రణ చర్యలు పాటించాలని ఆయన సూచించారు. రహదారుల ప్రక్కన పెరిగిన చెట్లు కొమ్మలు వల్ల రహదారి కనిపించక ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉ ందని చెట్లు కొమ్ములు తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అత్యవసర సేవల ఫోన్ నంబర్లు కు కాల్ చేసే విధంగా 108, 100 నంబర్లు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు నియంత్రణ చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. వాహనాలు రహదారుల వెంబడి పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోవర్ లోడ్ వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి వారికి జరిమానా విధించాలని సూచించారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కాటారం భూపాలపల్లి డివిజన్లలో ఇప్పటి వరకు 17 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో శిక్షలు.పడినట్లు తెలిపారు. వాహనాలు వేగ నియంత్రణకు జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2022 నుండి 2024 వరకు 723 రహదారి ప్రమాదాలు జరిగాయని వాటిలో 234 మంది ప్రాణాలు కోల్పోయారని, కొంతమందికి గాయాలైనట్లు తెలిపారు. తప్పుడు నంబర్లు వినియోగించే వాహనాలను, నంబర్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టిజి ఎండిసి అధికారులు పరిమితికి మించి ఇసుక లోడ్ చేయకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, పోలీస్, రవాణా అధికారులు బ్లాక్ స్పాట్స్ తనిఖీ చేసి రక్షణ చర్యలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గుంతలు గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. రహదారుల. మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈ ఈ మనోహర్, ఆర్టిఓ సంధాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల భీమా పై అవగాహన.

తిరుపతిజిల్లా, చంద్రగిరి, యర్రవారిపాలెం, నవంబరు13 (వుదయం ప్రతినిధి): బొడేవాండ్లపల్లి, వి ఆర్ అగ్రహారం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఖాదర్ బాషా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటల ఇన్సూరెన్స్ (ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన) పథకం గురించి వివరించారు.వరిపంట కి ఇన్సూరెన్స్ కోసం ప్రిమియం 435 రూపాయలుచెల్లించాలి చివరి తేదీ డిసెంబర్ 31,వేరుశనగ కి ప్రిమియం 290 రూపాయలు చెల్లించాలి చివరి తేది డిసెంబర్ 15. సిఎస్సి సెంటర్ లో క్రాప్ ఇన్సూరెన్స్ రైతులు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేసారు. సాగు విస్తీర్ణం తగ్గినందుకు గల కారణాలు రైతులని అడిగి తెలుసుకుని వాటికి ఏమి చేస్తే రైతులకు మేలు జరుగుతుందోవివరిస్తూ ఓ ఎన్డిసి గురించి వివరించారు. వేరుశెనగ, మామిడి పొలాలను పరిశీలించి గ్రామసభలు నిర్వహించి పంటలలో



పాటించవలసిన మెలకువలను సూచించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వారి శాఖలలో అమ లవుతున్న పథకాలు వివరించారు. మట్టి నమూన సేకరణ, వివిధ పంటలో విత్తన శు ద్ధి, ఎరువుల యాజమాన్యం, పురుగులు, తెగులు నివారణ చర్యలు గురించి వివరించారు. వెటర్నరీ డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ డి వర్మింగ్, సిల్లాగ్ ఫీడ్, మేత జొన్న, మొక్కజొన్న విత్తనాలు, వివిధ రోగాల టీకాలు గురించి వివరించారు. ఉద్యాన వన శాఖ అధికారిని శివకుమారి మాట్లాడుతూ మామిడి లో పూతదశలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మరియు హార్టికల్చర్ స్కీమ్స్ గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం గురించి రవి ఘనజీవామృతం, బీజామృతం తయారు చేసే విధానం ప్రకృతి సాగు చేయటంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవాకేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మొదలగురు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన రేసన్ బియ్యం పట్టుకున్న నర్సంపేట ఎస్పై రవికుమార్.

నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 13. నర్సంపేట పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కమని జయప్రకాష్ పేదలకు సరఫరా చేయు పిడిఎఫ్ బియ్యంను తక్కువ ధరకు కొని వాటిని నిల్వ చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారం రాగా నర్సంపేట ఎస్సై రవికుమార్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా జయప్రకాష్ ఇంట్లో నాలుగు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నట్టు గుర్తించి వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి, అట్టి బియ్యమును స్వాధీన పరచుకొని జయప్రకాష్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై



రవికుమార్ తెలియజేశారు. వారు మాట్లాడుతూ నర్సంపేట, పట్టణంలో ఎవరైనా పేకాట గంజాయి, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణ వంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నల్గొండ మున్సిపాలిటీలో పూర్తి స్థాయిలో కావాల్సిన మౌలిక వసతులపై ప్రణాళిక రూపొందించాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ నవంబర్ 13(వుదయం ప్రతినిధి): నల్గొండ మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో కావాల్సిన మౌలిక వసతులపై ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపాలిటీ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీలో నూతన డంపింగ్ యార్డ్ నిర్మాణానికి స్థలాన్ని చూడాలని, స్లాటర్ హౌస్ నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఎక్కడా ఓపెన్ డ్రైనేజీ లేకుండా చూడాలని, పట్టణం చుట్టూ మినీ డంపింగ్ యార్డ్ లు ఏర్పాటు చేయాలని అలాగే నల్గొండ మున్సిపాలిటీలో పారిశుధ్యంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే కార్యక్రమాన్ని కొనసాగించాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ కార్యాలయంలో 30 కోట్ల రూపాయల వ్యయంతో నూతన బ్లాక్ ను నిర్మించేందుకు ఇదివరకే మంజూరు చేయడం జరిగిందని, సాధ్యమైనంత త్వరగా టెండర్లను పిలిచి 6 నెలల్లో ఈ బ్లాక్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డైట్ కళాశాల ముందున్న శిథిలావస్థలో ఉన్న ప్రహరీని పూర్తిగా తీసేసి కొత్త ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో మొత్తానికి సెంట్రల్ లైటింగ ను పూర్తి చేయాలని అన్నారు.వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ప్రతిరోజు ప్రతి ఒక్కరికి వంద లీటర్ల తాగునీటిని అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని, ఇదివరకే పట్టణంలో పాత వాటర్ ట్యాంకులు 16 ఉండగా ,అమృథ్ లో మరో 10 కొత్త ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇందుకు తగ్గట్టుగా స్టోరేజ్ కెపాసిటీ పెంచి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు .త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం నాటికి అన్ని ప్రతిపాదనలతో సిద్ధం చేసి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. అలాగే హాలియా మున్సిపాలిటీకి సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు ,అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు నాగర్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ని సంప్రదించి డిపిఆర్ ను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనస సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్కు న్యాయం కావాలంటూ లేక అందించిన గంగపుత్రులు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గంగపుత్రులకు న్యాయం చేయండి.
నర్సంపేట మాజీ సర్పంచ్ గుంటి కిషన్, విద్యా సంస్థల అధినేత జిజుల సాగర్.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 13. నర్సంపేట కు చెందిన గంగపుత్ర సంఘం నాయకులు బీసీ కమిషన్కు బీసీ కులాల కు జరుగుచున్న మోసంను స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి కావలసిన రిజర్వేషన్ ను పెంచాలని జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ బీసీ లలో ఏ బి సి డి లకు వాటప్రకరం రిజర్వేషన్ కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. బీసీ. ఏ కులానికి జరుగుచున్న కుట్రలను. కులస్తులు గమనిచారని ఇతర కులస్తులను బీసీ. ఏ కులంలో చేర్చరాదని వారు కమిషన్ చైర్మన్ బోయిన బుసని వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో గుంటి కిషన్, ఎర్రబోయిన, జీజులసాగర్, పూస ఏకాంబరం. డా బయ్య సాంబమూర్తి. గుంటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం గురించి ఏడు అంశాల కోరిన గురించి చట్టం 2005 కోరిన అమ్మనాయక్

చెన్నరావుపేట నవంబర్. 13. ( వుదయం ప్రతినిధి)చెన్నారావుపేట మండలంలోని కాల్ నాయక్ తండ అప్లై అథారిటీ పంచాయతీ కార్యదర్శి మం. చెన్నారావుపేట్ జిల్లా వరంగ విషయం: సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సెక్షన్6(1) ప్రకారం2 (1) తనిఖీ చట్టం దానికి తేదీ నిర్వహిస్తూ పంచాయితీ కార్యక్రమాన్ని తనిఖీ చేసుకునే విషయం కోసం దరఖాస్తునిర్ధారణ,: గుగులోతు అమ్మ తండ్రి మాన్య కాల్ నాయుక్ తండ మండల్ చెన్నారావుపేట జిల్లా వరంగల్ మా గ్రామ తండాలో బాటలు మరియు 10 పీట్ల పైన బాట నుండి పైపులైను ఉండేది పై నుండి ఇల్లు కట్టుకొని ఇప్పుడు కబ్జా చేస్తున్నారు అట్టి విషయాన్ని మీ దృష్టికి ఉంచాము అందువల్ల గ్రామ కంతము మ్యాపు మరియు ప్రభుత్వ బాటలు మ్యాపు కోరుతున్న అంశాలు1. గ్రామ



పంచాయతీకి సంబంధించిన 17 అంశాలు గల బుక్స్ తనిఖీలు ఉంచగలరు 2. గత ఐదు సంవత్సరాల ఆడిట్ బుక్కులు మరియు లావాదేవీలు వాటికి సంబంధించిన బుక్స్ తనిఖీ సమయంలో ఉంచగలరు 3. కేంద్రం నుండి మరియు రాష్ట్ర నిధుల నుండి వచ్చిన ఆదాయాన్ని తనిఖీ సమయంలో ఉంచగలరు 4. గ్రామకంతం మరియు ఆడంగల్ సంబంధించిన బుక్స్1959 నుండి1995 ఆడంగల్ బుక్ లు చూపించగలరు5. గ్రామ వీధిలైట్లు సంబంధించిన కొనుగోలు చేసిన జిరాక్స్ కాపీలు తనిఖీలో ఉంచగలరు
6. గ్రామ సిబ్బంది నిధుల బుక్ తనిఖీ సమయంలో ఉంచగలరు7. జిపి పనులు చేసిన బుక్ తనిఖీ సమయంలో ఇవ్వగలరు

# దళితులంటే చిన్న చూపా?

## పాఠశాలలో" కుల "వివక్ష" చూపుతున్న మహిళ ఉపాధ్యాయురాలుని సస్పెండ్ చేయాలి.



వెంకటాపురం నవంబర్ 13 (వుదయం ప్రతినిది)ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండల కేంద్రంలో ని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల రంగరాజపురం లో కోగిల మల్లిఖార్జున్ తన పిల్లలను తీసుకొని లోపలికి వెళుతుండగా మహిళ ఉపాధ్యాయురాలు ఇక్కడికి మీ పిల్లలను తీసుకొని రాకు నువ్వు కూడా లోపలికి రావొద్దు అంటూ మీ వల్ల మీ పిల్లల వల్ల మిగతా పిల్లలు చెడిపోతున్నారంటూ మీ పిల్లలకు టీసీ ఇచ్చి పంపిస్తాను ఎక్కడైనా చేర్పించుకో పో అని నన్ను అమర్యాదగా అవమానిస్తూ,అనేక రకాలుగా దుర్భాసలాడారు. రెండు నెలల క్రితం మా పిల్లలు ను క్లాస్ రూమ్ లో వెనక వరుసలో కూర్చోబెట్టి మీరు ముందు వరుసలోకి రావద్దని మిగతా పిల్లల ముందు అవమానపరిచారు. మధ్యాహ్నం భోజన బంతిలో భోజనం పక్కకి కూర్చొని తినమని కుల వివక్ష చూపుతూ పిల్లలను కొడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకొని నేను పాఠశాలకి వెళ్లి. హెచ్ఎం రమణయ్యకు ఆ ఉపాధ్యాయురాలు పై ఫిర్యాదు చేశాను. ఇది ఒక్కసారి కి వదిలేయండి ఇకమీదట అటువంటి పొరపాట్లు జరగకుండా ఆమెపై చర్య తీసుకుంటాను అని మమ్మల్ని బ్రతిమాలడంతో నేను వెళ్లిపోయాను. అయినా ఆ ఉపాధ్యాయురాలు ప్రవర్తనలో మార్పు రాలేదు భారత రాజ్యాంగంలో ఆర్టికల్15వ నిబంధన ప్రకారం మతం జాతి కులం లింగ జన్మస్థానం వీటిలో ఏ ఒక్క దాని కారణంగా గాని కుల వివక్ష చూపరాదని తెలుపుతుంది. అలాగే. ఆర్టికల్ 29వ నిబంధన ప్రకారం ప్రభుత్వం లేదా ప్రభుత్వేర నిధుల సహాయంతో నిర్వహించబడుతున్న ఏ విద్యాసంస్థలోకి ఏ పౌరుడిని మతం జాతి కులం భాష లేదా వీటిలో ఏ ఒక్క దాని కారణం గానైనా తన ప్రవేశాన్ని నిరాకరించరాదని తెలుపుతుంది .కానీ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అయినప్పటికీ. ప్రభుత్వ పాఠశాలలో దళిత విద్యార్థులను కుల వివక్ష చూపుతున్న మహిళ ఉపాధ్యాయురాలు ని తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను వేడుకుంటున్నాడు.

# ప్రజల అభివృద్ధి సంక్షేమమే నా లక్ష్యం

ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 10 లక్షల రూపాయల విలువచేసే పుస్తకాలను లైబ్రరీ సెక్రెటరీ బాలమ్మ, లైబ్రేరియన్ నాగయ్య లకు అందజేత
మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ
రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ నవంబర్ 13(వుదయం ప్రతినిధి): ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్బంగా వ్యక్తిగత అంశాలకు సంబంధించిన పిర్యాదుదారులు ఎక్కువ ఫిర్యాదులు సమర్పించారు. ఉద్యోగ, ఉపాధి, పెన్షన్ మంజూరి తదితర అంశాలపై ఎక్కువ మంది మంత్రికి ఫిర్యాదులను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నల్గొండ సెంట్రల్ లైబ్రరీకి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 10 లక్షల రూపాయల విలువచేసే పుస్తకాలను లైబ్రరీ సెక్రెటరీ బాలమ్మ, లైబ్రేరియన్ నాగయ్య లకు అందజేశారు. అంతేకాక పెద్ద సూరారంకు చెందిన విశ్రాంత హాస్టల్ వెల్ఫేర్ అధికారి వెంకటరామిరెడ్డి కుమారుడు డాక్టర్ఏడుదొడ్ల సూర్యప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మౌనికలు అదే గ్రామానికి చెందిన బీటెక్ 2 వ సంవత్సరం చదివే విద్యార్థి ముసుకు సుమన్ కు 40 వేల రూపాయల విలువ చేసే ల్యాప్ టాప్ ను ఇవ్వగా మంత్రి చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ తదితరులు ఉన్నారు.

# అల్ఫోర్స్ టైనీటాట్స్ లో ఘనంగా నిర్వహించిన ఖేల్ ఉత్సవ్.

కరీంనగర్ టౌన్ నవంబర్ 13(వుదయం) క్రీడలతో విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని ప్రత్యేకంగా ధృఢ సంకల్పంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చునని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోని ఆల్ఫోర్స్ టైనీటాట్స్ లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఖేల్ ఉత్సవ్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశానికి ఎనలేని సేవలందించారని మరియు రూపొందించిన ప్రణాళికల ద్వారా భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. వారి వ్యవహార శైలి చాలా స్ఫూర్తిదాయకమని అందుకు నిదర్శనం భారతదేశం వివిధ దేశాలతో చేసుకున్న ద్వైపాక్షిక సంభందాల ఒప్పందాలని చెప్పారు.





విద్యార్థులకు తప్పనిసరిగా వివిధ క్రీడాంశాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహకం అందించి నాణ్యతమైన శిక్షణ అందించాలని తద్వారా పాల్గొనే ప్రతి పోటీలలో విజయాన్ని చాలా సునాయాసంగా సాధించవచ్చునని చెప్పారు. విద్యార్థులు కూడా క్రీడల్లో ఆసక్తిని ప్రదర్శించి వారికి నచ్చిన క్రీడను ఎంపిక చేసుకొని నైపుణ్యాన్ని సాధించి ఘనవిజయం సాధించాలని సూచించారు.క్రీడల నుండి ప్రతి ఒక్కరు స్ఫూర్తిని తీసుకోవాలని అదే స్ఫూర్తితో ముందుకు కొనసాగి విజయాలను నమోదు చేసి క్రీడా రంగానికి వన్నె తేవాలని సూచించారు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ప్రతి క్రీడలో పాల్గొని విజయం వైపు అడుగులు వేయాలని వారు చెప్పారు. అతి చిన్న వయస్సులోనే అధ్భుతాలు సృష్టిస్తున్న పలు క్రీడాకారుల నుండి ఉత్సాహాన్ని పొంది వివిధ దశల్లో పాల్గొనాలని తెలుపుతూ విద్యార్థులకు ఒత్తిడినుండి ఉపశమనం కల్గించడానికై మరియు ఉత్సహాన్ని నింపడానికై నేడు పాఠశాలలో వివిధ క్రీడ పోటీలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. విద్యార్థులకు ఫుట్ బాల్, టేబుల్ టెన్నిస్, ఖో-ఖో, వాలీబాల్, త్రోబాల్, కబడ్డి మరియు టెన్నికాయిట్ పోటీలను నిర్వహించడం జరిగినదని చెప్పారు.అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లితండ్రులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గణపతి ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళమిచ్చిన కొప్పుల చంద్రశేఖర్

ఖమ్మం నవంబర్ 13 (వుదయం ప్రతినిధి)::రామన్నపేటలోని మారుతీ నగర్ లో స్వయంభు శ్రీ విజయ గణపతి మందిరం నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రూ.50 వేల విరాళం ఇచ్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం శ్రీ విజయ గణపతి మందిరం శంకుస్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు రూ. 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని.. విఘ్నాలు తొలగించే ఆ వినాయక ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేసే అవకాశం రావడం అదృష్టమని అన్నారు. భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిద్దుపూడి వెంకటేశ్వరరావు, నిరంజన్, నాయకులు నరేష్, సుదీర్, శ్రీనివాసరావు, వాస్తు సిద్ధాంతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్శబ్దహంతకి పట్ల అప్రమత్తంగా అనివార్యం

చక్కెర వ్యాధి... ఈ వ్యాధికి పేరులోనే చక్కెర... దాని ఫలితమంతా ఎంతో చేదు. ఆ వ్యాధి వస్తే చక్కెరకు ఇక దాదాపుగా దూరమైపోయినట్లే.

షుగర్ వ్యాధిని ఆధునిక యుగపు మహమ్మారిగా భావించవచ్చు. అత్యంత వేగంగా పరుగెడుతున్న కాలంతో పాటే అనివార్యంగా జీవనశైలిలో చోటుచేసుకుంటున్న మార్పులే షుగర్ వ్యాధికి అసలు కారణం. మౌలికంగా ఇది జీవన శైలి సమస్య. వేదకాలంలో మధుమేహ ప్రస్తావన ఉంది. ఆ కాలంలో మధుమేహాన్ని 'అశ్రవ' అనే పేరుతో గుర్తించారు. ఈ వ్యాధి ఎలా వస్తుంది వ్యాధి లక్షణాలు ఏమిటి అని చరక సంహిత, శుశ్రవ సంహిత, నాగభట్ట గ్రంథాలలో వివరించారు. క్రీస్తు శకానికి వెయ్యి సంవత్సరాల కిందటనే ఈ వ్యాధి వర్ణన ఉండడం విశేషం. యజ్ఞ సమయాలలో దేవతలకు సమర్పించే హవిస్సును భుజించడం వలన ఈవ్యాధి వచ్చినట్లు పేర్కొన్నారు. దక్ష ప్రజాపతి చేసిన యజ్ఞంలో హవిస్సు భుజించడం వలన ఈ వ్యాధి వచ్చినట్లు ప్రస్తావన ఉంది. క్రీస్తు శకం ఆరవ శతాబ్దంలో అష్టాంగ హృదయ అనే గ్రంథంలో మధుమేహం అనే పదం వాడబడింది. తేనెను మధువు అని అంటారు కనుక ఈ వ్యాధిగ్రస్థుల మూత్రం తేనెరంగు ఉంటుందని దీనికి ఈ పేరు వచ్చిందని భావన. 1400 సంవత్సరాల క్రితమే ఈ వ్యాధిని పత్యం, ఔషధం, వ్యాయామంతో క్రమపరచవచ్చని పేర్కొన్నారు. దాదాపు ఇప్పటికీ అనుసరిస్తున్న విధానం అదే కావడం గమనార్హం.అంత ర్జాతీయ మధు మేహ సమాఖ్య, ప్రపంచ ఆరోగ్య సంస్థలు 1991 నుండి ప్రతి సంవత్సరం నవంబరు 14వ తేదిని మధుమేహ దినంగా పాటిస్తున్నాయి. 1922లో ఇన్సులిన్ హార్మోన్‌ను కనుగొన్న ఫ్రెడరిక్ బేంటింగ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న మధుమేహ దినంగా పాటిస్తున్నారు. 2006 డిసెంబర్ 20న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లి ఆమోదించిన తీర్మానం ప్రకారం మధుమేహ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న, ఆందోళనకర దీర్ఘకాలిక వ్యాధి కాబట్టి 2007నుండి మధుమేహ దినాన్ని ప్రజల్లో అవగాహం , చైతన్యం పెంచే కార్యక్రమాలతో సభ్యదేశాలన్ని అధికారికంగా జరపాలని ఐక్యరాజ్యసమితి పేర్కొన్నది. డయాబెటీస్ ఎలా వస్తుంది , దానివలం వచ్చే ముప్పు ఏమిటి , రాకుండా ఏమి చేయాలి , వచ్చాక ఎలాంటి జాగ్రత్తలు తీలుకోవాలి అనే అంశాలను ప్రచారము చేసే ప్రయత్నమే ఈ డయాబెటిక్ డే ముఖ్య ఉద్దేశము. ప్రపంచ మధుమేహ రాజధానిగా భారత్ మారిపోయింది. మధుమేహ సమస్య భారత్‌లో అత్యధికంగా ఉంది. ప్రస్తుతం ప్రపంచంలో 15 కోట్ల మంది, దేశంలో 4 కోట్ల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు అంచనా. 2025 నాటికి భారత దేశంలో ఈ వ్యాధిపీడితుల సంఖ్య 7 కోట్లకు చేరుకోగలదని భావిస్తున్నారు. భారత్‌లోని అన్ని రాష్ట్రాలతో పోలిస్తే ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ వ్యాధి మరింత అధికంగా ఉంది.మధుమేహం కారణంగా ప్రతీ నిమిషానికి ఆరుగురు మరణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ 20 మరణాల్లో ఒకటి మధుమేహం కారణంగానే చోటు చేసుకుంటున్నది. మధుమేహం, సంబంధిత వ్యాధుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 32 లక్షల మంది మరణిస్తున్నారు. మధుమేహం ను నిశ్శబ్దహంతకిగా అభివర్ణిస్తారు. దీన్ని నివారించడం అంత తేలిక కానప్పటికీ, కొన్ని రకాల విధివిధానాలు పాటించడం ద్వారా దీన్ని సమర్థంగా ఎదుర్కోవచ్చు. మధుమేహం లేదా చక్కెర వ్యాధిని వైద్యభాషలో "డయాబెటిస్ మెల్లిటస్" అని వ్యవహరిస్తారు. డయాబెటిస్ అని కూడా వ్యవహరించే ఈ వ్యాధి, ఇన్సులిన్ హార్మోన్ స్థాయి తగ్గడం వల్ల కలిగే అనియంత్రిత మెటబాలిజం, రక్తంలో అధిక గ్లూకోజ్ స్థాయి వంటి లక్షణాలతో కూడిన ఒక రుగ్మత. అతిమూత్రం (పాలీయూరియా), దాహం ఎక్కువగా వేయడం (పాలీడిప్సియా), అతిగా ఆకలి వేయడము (పాలీ ఫేజియా), మంద గించిన చూపు, కారణం లేకుండా బరువు తగ్గడం, బద్ధకం దీని ముఖ్య లక్షణాలు. మధు మేహం లేదా చక్కెర వ్యాధిని సాధారణంగా రక్తంలో మితి మీరిన చక్కెర స్థాయిని బట్టి గుర్తిస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం భారత దేశం, చైనా, అమెరికాలలో అత్యధికంగా ఈ వ్యాధి ప్రబలి ఉన్నది. ఈ వ్యాధిని పూర్తిగా తగ్గించే మందులు లేవు. జీవితాంతం తగిన జాగ్రత్తలు తీసుకొన్నట్లయితే దీన్ని అదుపులో ఉంచుకోవడం సాధ్యం. 1921లో ఇన్సున్ అందుబాటులోకి రావడంతో అన్ని రకాలను నియంత్రించడం సాధ్యమయ్యింది. ఆహార అలవాట్ల మార్పు కూడా భాగమయినప్పటికీ, ఇన్సులిన్ ఉత్పత్తి లేని మొదటి రకాన్ని నియంత్రించడానికి ఇన్సులిన్ ఇంజెక్షన్ ఇవ్వటం తప్పనిసరి మార్గం. రెండవ రకం ఆహార అలవాట్ల మార్పు, ఆంటీ డయాబెటిక్ మందుల వాడకం వల్ల, అప్పుడప్పుడు ఇన్సులిన్ వాడకం వల్ల నియంత్రించవచ్చు.

చక్కెర శాతం 400 మి.గ్రా. కన్నా ఎక్కువ కావడం...దీనినే డయాబెటిక్ కీటో అసిడోసిస్ అని కూడా అంటారు. ఈ స్థితిలో ఎక్కువగా దాహం, నాలుక తడారి పోవడం, మత్తుగా ఉండడం, వాంతులు, పొత్తి కడుపునొప్పి, తలనొప్పి, తలతిరగడం, విపరీతమైన నీరసం, ఒళ్ళు నొప్పులు లక్షణాలుగా ఉంటాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ దశలో కూడా తాత్సారం చేస్తే మరణానికి దారి తీయవచ్చు.రక్తంలో చక్కెర శాతం 60 మి.గ్రా కన్నా తగ్గడం..షుగర్ లేదా హైపోగ్లైసి మియా అంటారు. మధుమేహ వ్యాధిని రక్త, మూత్ర పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. సాధారణంగా రక్తంలో చక్కెర శాతం 80 నుంచి 140 మి.గ్రా వరకు ఉంటుంది. ఇంత కన్నా ఎక్కువ ఉంటే చక్కెర వ్యాధి ఉన్నట్లే. ఖాళీ కడుపుతో ఉన్న ప్పుడు చక్కెర శాతం 60 నుంచి 90 ఎంజీ / డీఎల్, తిన్న తరువాత 110 నుంచి 140 ఎంజీ / డీఎల్ ఉండాలి. ఇంతకన్నా ఎక్కు వ ఉంటే చక్కెర వ్యాధి ఉన్నట్లే. చక్కెర వ్యాధికి ఆయుర్వేద మందులు కూడా ఉన్నాయి.